ఆలయాలు సంస్కృతికి నిలయాలు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి


ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని సన్మానిస్తున్న తొగర్రాయి గ్రామస్తులు

కోదాడ రూరల్, జనవరి 16 : ఆలయాలు సంస్కృతికి నిలయాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తొగర్రాయి మహాలక్ష్మి దేవాలయం, ఎర్రవరం దూళ్లగుట్ట బాల ఉగ్రలక్ష్మీనరసింహాస్వామి ఆలయాలను ఆమె సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమరనాయిని వెంకటేశ్వర్‌రావు, చాపల భాస్కర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్‌రావు, మదన్‌మోహన్‌రావు, యాదా ఉపేందర్, రావుల వెంకటేశ్వర్లు, అర్చకులు పాల్గొన్నారు.

సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

- పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ

సదస్సులో మాట్లాడుతున్న పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ

కోదాడ రూరల్, జనవరి 16 : సిరి ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని పద్మశ్రీ డాక్టర్ ఖాదర్‌వలీ అన్నారు. మండలంలోని గుడిబండలో సోమవారం స్వచ్ఛత అధ్వర్యంలో ప్రకృతి సేద్య రైతు ఈర్ల శ్రీనాథ్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆరోగ్యమే మహాభాగ్యం అన్న అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రసాయన ఎరువులతో భూమి, సాగు చేస్తున్న పంటలతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బ తింటుందని తెలిపారు. ఎద్దు గానుగ నూనెలను వాడాలని సూచించారు. అనంతరం ఖాదర్‌వలీని నిర్వాహకులు పూలమాలలు, శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ముచ్చుపరెడ్డి, మేరెడ్డి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎం.బసవరాజు, రైతులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు రామనర్సింహారెడ్డికి నివాళి

రామనర్సింహారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

నేరేడుచర్ల, జనవరి 16 : స్వాతంత్ర్య సమరయోధుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివంగత తాటికొండ రామనర్సింహారెడ్డి జయంతిని మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొణతం సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్న వెంకట్‌రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్లా శ్రీలతారెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నాగారం : డి.కొత్తపల్లిలో ఆర్థిక సాయం అందిస్తున్న వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల

నాగారం, జనవరి 16 : బీఆర్ఎస్ కార్యకర్త, మండలంలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన దంపోలు మహేశ్ తల్లి మహంకాళమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. మంగళవారం ఆమె దశదిన కర్మకు వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల హాజరయ్యారు. మహంకాళమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎస్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పడిశాల పెద లింగయ్య, వార్డు సభ్యులు ఈదయ్య, సంధ్య, సతీశ్, గైగుళ్ల సైదులు, గంగయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సైదులుకు నగదు అందిస్తున్న సురేశ్

- అర్వపల్లి : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్యాయి శివ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. అతడి స్నేహితులు అదే గ్రామానికి చెందిన బొల్లంపల్లి ఫ్యామిలీ వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.18,600 ను శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్వపల్లి: శివకుమార్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న గ్రామస్తులు

- నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణానికి చెందిన వేపచేడు సైదులు వీధి వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల సైదులు కాలుకు ఇన్ఫెక్షన్ కాలు తీసివేయడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. దాంతో స్థానిక సాయి సిరి సూపర్ మార్కెట్ యజమాని సురేశ్ స్పందించి పలువురు దాతల నుంచి రూ.39,328 సేకరించి మంగళవారం సైదులుకు అందజేశారు.
- గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన బొలిశెట్టి నవ్యను అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లెపల్లి భాస్కర్‌తో వివాహం జరిపించగా ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందాడు. దాంతో ఆమెతో కలిసి చదువుకున్న 2011-12 పదో తరగతి బ్యాచ్ విద్యోదయ స్నేహితులు రూ.40 వేల అందించారు.

విద్యార్థులు వసతి గృహాలను సద్వినియోగం చేసుకోవాలి

- పెరిక హాస్టళ్ల రాష్ట్ర అధ్యక్షుడు నాగార్జున

కోదాడటౌన్, జనవరి 16 : పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఖైరతాబాద్‌లోని పెరిక వసతి గృహంలో కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పెరిక హాస్టల్స్ రాష్ట్ర అధ్యక్షుడు అంగిరేకుల నాగార్జున అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామినేని శ్రీనివాస్‌రావు నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. హాస్టల్‌లో పెరిక విద్యార్థులతో పాటు ఇతర బీసీ విద్యార్థులకు పది శాతం సీట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో పాయిలి కోటేశ్వర్‌రావు, కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షుడు బొలిశెట్టి కృష్ణయ్య, తిపిరిశెట్టి రాజు, ఈదుల కృష్ణయ్య, గుండా గోపినాథ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

తిరుమలగిరి, జనవరి 16 : ఈ నెల 16 నుంచి 25 వరకు మండలంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని పీహెచ్‌సీ డాక్టర్ వందన తెలిపారు. మండలంలోని రాజానాయక్‌తండా, కోట్యానాయక్‌తండా గ్రామ పంచాయతీల్లో మంగళ వారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధించిన విజయాల గురించి ప్రజలకు వివరించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎపిడమాలజిస్ట్ డాక్టర్ సతీశ్, సీహెచ్‌ఓ బిచ్చూనాయక్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రాజానాయక్‌తండాలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్య సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

కావలెను

★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323056

ఉద్యోగ అవకాశము

ప్రముఖ కంపెనీలో ఫుల్ టైం పార్ట్ టైం జాబ్స్ అవకాశం అర్హత 10th to డిగ్రీ & MBA. B.Tec. హౌస్ వైఫ్స్, ఎంప్లాయిస్ (ఎటువంటి పీజ్ లేదు) సంప్ర:6281817942.
NLG-

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వైభవంగా సంక్రాంతి సంబురాలు

నాగారం : ఫణిగిరిలో ముగ్గులు వేస్తున్న మహిళలు

జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి సంబురాలు వైభవంగా జరిగాయి. భోగి, సంక్రాంతి, కనుమ పండుగను ప్రజలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మహిళలు రంగు రంగుల ముగ్గులను ఇండ్ల ముందు అందంగా తీర్చిదిద్దారు. పిల్లలు, యువతీయువకులు ఉత్సాహంగా గాలి పటాలను ఎగురవేశారు. గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పలుచోట్ల నిర్వాహకులు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

నడిగూడెం : విజేతలకు బహుమతులు అందజేస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు హుస్సేన్

చివ్వెంలలో ముగ్గులను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీవన్‌రెడ్డి

మోతె : ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయురాలు సునంద

'విడుతల వారీగా సాగర్ నీటిని విడుదల చేయాలి'

నేరేడుచర్ల, జనవరి 16 : రైతాంగాన్ని, మత్స్య సంపదను కాపాడుకోవడం కోసం విడుతల వారీగా సాగర్ నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని జిల్లా మత్స్య సహకారం సంఘం సభ్యుడు, నేరేడుచర్ల మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య ముదిరాజ్, రైతు సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్, రైతు సమన్వయ సమితి మాజీ మండల కో ఆర్డినేటర్ కొణతం సత్య నారాయణరెడ్డి మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలను వెచ్చించి చెరువుల్లో పూడిక తీయించిందని, మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లలను అందించిందన్నారు. అలాంటి చేప పిల్లలను కాపాడు కోవాలంటే చెరువుల్లో నీరు లేక చేపలు చనిపోతున్నాయన్నారు. ప్రభుత్వ ఆలోచించి విడతల వారీగా నీటిని విడుదల చేయాలని కోరారు.

అంబేద్కర్ యూత్ గ్రామ కమిటీ

గరిడేపల్లి, జనవరి 16 : మండలంలోని పొనుగోడు గ్రామ అంబేద్కర్ యూత్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా నందిపాటి శ్రీనివాస్, నందిపాటి మధు, రాం వెంకన్న, రాం రమేశ్ , అధ్యక్షుడిగా నందిపాటి శ్రీను, ఉపాధ్యక్షులుగా రాం చిన్న సైదులు, నందిపాటి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా నందిపాటి మైఖేల్, కోశాధికారిగా చిలక సైదులుతో పాటు 8 మందిని ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఘనంగా ఆర్మీ దినోత్సవం

కోదాడ టౌన్ : కర్నల్ సంతోష్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడ టౌన్, జనవరి 16 : కోదాడ పట్టణంలో ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్(ఐవీఓ) స్టేట్ కో ఆర్డినేటర్ గుండా మధుసూదన్ చౌదరి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కర్నల్ సంతోష్‌బాబు, కార్గిల్ యుద్ధ వీరుడు గోపయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెస్ విద్యా సంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, కౌన్సిలర్ గుండపునేని నాగేశ్వర్‌రావు, వీరనారి శారద, జగనీ ప్రసాద్, నెమ్మాది రామారావు, శ్రీనివాస్‌రావు, చల్లా లక్ష్మీనర్సయ్య, సతీశ్, భరత్‌కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగులకు సన్మానం

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబురాలు ఘనంగా ముగిశాయి. సభ్యుల సహకారంతో భవనంపై నూతనంగా నిర్మించిన అంతస్తును ప్రారంభించారు. అలాగే ఆర్మీ డే ను పురస్కరించుకుని విశాంత్ర ఆర్మీ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కళాకారుడు కొండల్ ఆట పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తాసీల్దార్ చంద్రశేఖర్, సమాఖ్య అధ్యక్షుడు సుంకర శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కంకణాల మధు, కోశాధికారి గోదేశి దయాకర్, బిట్టు మోహన్, సుంకర శ్రీనివాస్, ఆరె శ్రీధర్, అశోక్, గుండు నర్సయ్య, పోతురాజు నర్సయ్య, ఆరె రవికుమార్, ఏడుకొండలు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల: నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్లను ఘనంగా సన్మానించారు. ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న నేరేడుచర్ల శివాజీ నగర్‌కు చెందిన నూకపంగు సాయికుమార్, గరిడేపల్లి మండలం కల్మల్‌చెర్వుకు చెందిన వట్టె దశరథయాదవ్, పాలకవీడు మండలం బెట్టెతండాకు చెందిన కట్టెబోయిన మల్లికార్జున్‌ను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డీసీలు సుందరి నాగయ్య, బట్టు మధు, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, కార్యదర్శి జిలకర రామస్వామి, సభ్యులు గుండా సత్యనారాయణ పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపానికి స్థలం కేటాయించాలి

నేరేడుచర్ల : దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన జవానులకు గుర్తింపుగా అమరవీరుల స్థూపం నిర్మించడానికి స్థలం కేటాయించాలని కోరుతూ తాసీల్దార్ సైదులుకు మండల కేంద్రానికి చెందిన గ్రామస్తులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కరుణాకర్‌రెడ్డి, క్రాంతికుమార్, సురేశ్, శంకర్, శ్రీను, రాంబాబు, అనిల్, కోటేశ్వర్‌రావు ఉన్నారు.

మునగాల : విశాంత్ర ఆర్మీ ఉద్యోగులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

నేరేడుచర్ల : సైనికులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గ్రామాల్లో క్రీడా పోటీలు

పాలకవీడు : కల్మటితండాలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్

తుంగతుర్తి, జనవరి 16 : మండల కేంద్రంలోని తూర్పుగూడెం గ్రామంలో సాధన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు బీజేపీ కిసాన్ సెల్ అధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి, ఉపసర్పంచ్ గుండగాని మహేందర్ మంగళవారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దాసరి యశ్వంత్, దాసరి సత్యం, శ్రీను, వెంకన్న, గౌడ సంఘం సొసైటీ సర్పంచ్ గుండగాని శ్రీనివాస్, గుండగాని సుధాకర్, అంబేద్కర్, మహేందర్, రాజు, అర్జున్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కల్మటితండాలో క్రికెట్ పోటీలు

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ దర్గా గ్రామ పంచాయతీ పరిధి కల్మటితండాలో క్రికెట్ పోటీలను ఎంపీపీ భూక్యా గోపాల్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్‌పహాడ్ ఉర్సు పురస్కరించుకుని పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు మోతీలాల్ నాయక్, వెంకటీ, మధునాయక్, నాగరాజు, రంజిత్ పాల్గొన్నారు.

చిలుకూరులో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

ధనుర్మాస ఉత్సవాలు పరిపూర్ణం

మేళ్లచెర్వు వేంకటేశ్వరాలయంలో గోదా అమ్మవారి పవళింపు సేవ

హుజూర్‌నగర్, జనవరి16 : హుజూర్‌నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాలను సోమవారం ముగిశాయి. ఉత్సవాల ముగింపులో శ్రీకృష్ణా, గోదా ఉత్సవ మూర్తులను పూలమాలలతో అలంకరించి ఊంజలసేవ నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ పొట్టు ముత్తు సోమలక్ష్మి, శ్రీలతా అప్పారావు, గాయకులు గోవిందు నాగలక్ష్మి సరోజ, వసంతా శ్రీనివాసాచారి శ్రీనివాస్‌రెడ్డి, దామోదారాచార్యు పాల్గొన్నారు .

వైభవంగా గోదాదేవి కల్యాణం

మఠంపల్లి : మఠంపల్లి వేణుగోపాల స్వామి ఆలయంలో గోదాదేవి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భోగిపళ్లు పోసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే రాత్రి కనకదుర్గమ్మ ఆలయంలో అయ్యప్పస్వామి మకర జ్యోతి దివ్య దర్శనం అనంతరం స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. శివాలయంలో భక్తులు పూజలు, అభిషేకం, గుడిసేవ కార్యక్రమాలు నిర్వహించారు.

మఠంపల్లి : గోదాదేవికి భోగిపండ్లు పోస్తున్న భక్తులు

బౌద్ధ క్యాలెండర్ ఆవిష్కరణ

బొడ్రాయిబజార్, జనవరి 16 : సద్దామా దీపిక చారిటబుల్ ట్రస్ట్ అమరావతి బుద్ధ విహార్ నిర్వాహకులు బంటే దమ్ముదజ సౌజన్యంతో బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సూర్యాపేట ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం సద్దామా ఉపోసత్తా బౌద్ధ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది తలమల్ల హసేన్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ బాధ్యుడు, విశ్రాంత తాసీల్దార్ పెరుమాళ్ల రాజారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు గంపల అంతయ్య, దాసరి రాములు, మిర్యాల మదు, జమదగ్ని, ప్రసన్న, గట్టు గోపి, నవీన్, కిరణ్, సిద్దార్థ, మల్లేశం, బోయిల్ల నరేందర్ పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బుద్ధిస్ట్ సొసైటీ ఇండియా సభ్యులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మునగాల, జనవరి 16 : జాతీయ రహదారిపై ఉన్న స్టాపర్ బోర్డును బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి ఢీకొని తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన నిమ్మ కరుణాకర్ తన ద్విచక్ర వాహనంపై జాతీయ రహదారిపై వెళ్తూ మార్గమధ్యలో జాతీయ రహదారిపై ఉన్న స్టాపర్ బోర్డును ఢీకొని కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కరుణాకర్‌ను చికిత్స కోసం సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు.

స్వీరోస్ జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

కోదాడ రూరల్, జనవరి 16 : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన ఎల మర్తి వెంకటేశ్వర్లు స్వీరోస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. మంగళవారం సూర్యాపేటలో జరిగిన జిల్లా సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నట్లు రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సీహెచ్ కిరణ్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ నర్సయ్య, రవి, నాగార్జున, పుల్లయ్య, నిర్మల, లక్ష్మణ్, మధుకర్ పాల్గొన్నారు.

ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో చోరీ

తుంగతుర్తి, జనవరి 16 : మండల కేంద్రంలోని వెంపటి రోడ్డులోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో చోరీ జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు ముందు రెండు సీసీ కెమెరాలు పగులగొట్టి గడ్డపారతో షట్టర్ తెరిచి లోపలికి ప్రవేశించారు. హార్డ్ డిస్క్‌తో పాటు సుమారు రూ.2.20 లక్షలను అపహరించుకుపోయారు. అదే రోడ్డులో ఓ ఇంటి ముందు బైక్ పార్క్ చేసి ఉండగా దాన్ని అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

పంచాయతీ కార్మికుడి మృతి

మోతె, జనవరి 16 : మండలంలోని లాల్‌తండాకు చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు ధరావత్ చాంప్ల అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. గ్రామ సర్పంచ్ బానోతు ఉమావెంకన్న చాంప్ల కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం అందించారు. కుటుంబంలో ఒకరికి గ్రామ పంచాయతీలో ఉద్యోగం ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నుంచి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవిచంద్ర, ఎంపీఓ హరిసింగ్, మండల అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడు వెంకన్న మృతి

ఆత్మకూర్.ఎస్, జనవరి 16 : బీఆర్ఎస్ మండల నాయకుడు, మండలంలోని దాచారం గ్రామానికి చెందిన అల్లి వెంకన్న (58) మృతిచెందాడు. ఇటీవల ఆయన అయ్యప్ప స్వామి దర్శనార్థం శబరిమలై వెళ్లగా అక్కడే అనారోగ్యానికి గురై మంగళవారం తెల్లవారుజామున మృతిచెందాడు. వెంకన్నకు ఇద్దరు కుమారులు ఉన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

పాలకవీడు, జనవరి16 : మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో ఎడ్ల పాండు (56) అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్లేదారిలో రావిచెట్టు వద్ద మురుగు కాల్వలో పాండు మృతిచెంది ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వారు పరిశీలించడంతో తలకు గాయం ఉన్నది. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం హుజూర్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పాండు భార్య శాంతమ్మ ఇటీవలే మృతి చెందింది. కుమారుడు పవన్, కుమార్తె స్వరూప నేరేడుచర్లలో నివాసం ఉంటున్నారు. పాండు గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్నాడు. కుమార్తె ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నాగారం, జనవరి 16 : మండలంలోని వర్ధమానుకోట బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్ఐ సైదులు గౌడ్ రైడ్ చేసి ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ చైతన్య, విజయ్ ఉన్నారు.

'పథకాలను వెంటనే అమలు చేయాలి'

నడిగూడెం, జనవరి 16 : కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రకటించిన పథకాలను వెంటనే అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు గాని పథకాలను పెట్టి ప్రజలను మభ్యపెడుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లతీఫ్, ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, బండారు శోభారాణి, వట్టికూటి పాపయ్య, నూకపంగు గురువయ్య, చల్లా శ్రీను, బండారు రవి, వీరన్న, భిక్షం, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

డప్పు చెప్పు కార్మికులకు పింఛన్ ఇవ్వాలి

చివ్వెంల, జనవరి 16 : డప్పు కొట్టే, చెప్పులు కుట్టే ప్రతి కార్మికుడికి రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పల్లేటి లక్ష్మణ్‌మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని మోదిన్‌పురంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడిగా చెరుకుపల్లి సుధాకర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుకు జానయ్య, రాంబాబు, మహేశ్, గాంధీ, నాగయ్య పాల్గొన్నారు.